THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102074 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
ఆర సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా ప్రతి నెలకు	
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా పంపరు.

వివాహములకొఱకు
ప్యూర్ సిల్క్ & చేనేత చీరెలు
ఆర్. ఆర్. గోపాల్
వత్తర్ గట్టి, ఫోన్: 41854,
హైద్రాబాద్

సంపుటి: 19 సంచిక: 94 ** హైదరాబాదు, గురువారం 14-4-1966 ** 4 పేజీలు 7 పైసలు

ఆహార స్వయంసమృద్ధతను సాధించడమే నేటి కర్తవ్యం

— కాండూర్ పంచాయత్ సమితి బషీరాబాదులో ఈనెల 7వ తేదీన పంచాయత్ ఘర్‌కు అర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవము చేశారు.

మిజో కొండల ప్రాంతాన్ని వేరు చేయరాదు

అస్సాం కాంగ్రెస్ ఎం.పి.ల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

అస్సాం రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎం.పి.లు నేడు అస్సాం ముఖ్యమంత్రి బిమలాప్రసాద్ చలిహా మిజోకొండల ప్రాంతాన్ని అస్సాంనుండి వేరుచేసి కేంద్ర పాలిత ప్రాంతంగా ఉంచాలని పటాస్కర్ కమిటీ సిఫారసుచేసినదన్న వర్తమానాన్ని పురస్కరించుకొని ఇట్టి సిఫారసును ప్రభుత్వము ఆమోదింపకుండా చేయాలని కోరారు.

మిజో కొండల ప్రాంతాన్ని వేరు చేయడం ఈ ప్రాంత భద్రతకు జాతీయ ప్రయోజనాలకు భంగకరమని ఈ ఎం.పి.లు తెలిపారు. అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మిజో ప్రాంతాన్ని వేరు చేయకూడదని ఆమోదించిన తీర్మానాన్ని వీరు బలపరచారు. అస్సాంనుండి వాగాండ్‌ను వేరుచేసినకతాన్ని అసమన్వయ విధంగా తయారయినదో ప్రభుత్వం గ్రహించాలనిమిజో వ్యవహారంగూడా అదేవిధంగా చేయకూడాగలదని హెచ్చరించారు. మిజోకొండల ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధిపరచేందుకు కేంద్ర సహాయంతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టవచ్చని వీరు సూచించారు.

....

కొండ చంయలు కూలి 46 మంది మృతి

రావల్పిండి, ఏప్రిల్ 18

పశ్చిమ పాకిస్తాన్‌లోని ఉత్తర భాగములోగల చిత్రాల్ పర్వత ప్రాంతమందు కొండ చరియలుకూలి 46 మంది చనిపోయినవారని ఇచ్చట కి వార్తలు అందినవి. లోయ్కుల్ పెరిగ్రామాలలో దాదాపు పన్నెండు ఇండ్లు కూలివడినవి గుర్రాలు ఇతర పశువులు మంటలో కూరుకొని చనిపోయినవి. చిత్రాల్ ప్రాంతములో శీతలముగా మంచుకురిసి పంటలకు నష్టమైంది. రహదారులు పూడుకొని పోయినవి.

ప. గోదావరిజిల్లాలో పార్లమెంటరీపార్టీ ప్రతినిధివర్గం

రైతులకృషి తపను ముగ్ధులను చేసిందని ఉగ్గడింపు

హైదరాబాదు, ఏప్రిల్ 18

ఒక రాష్ట్రపు రైతులమ మరొక రాష్ట్రానికంపి ఏర్పాటుచేస్తే ఒక ప్రాంతపు అనుభవాలు మరొక ప్రాంతము వారికి వినియోగపడకపోయని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ మోహన్ ధారియా సూచించారు.

పాలేరు వధకం అమలు జరుగుతున్న గోదావరి జిల్లాలో పర్యటించిన పద కొండుగురు పార్లమెంటు సభ్యులలో వీరొకరు.

పశ్చిమ గోదావరి రైతులు దేశానికి మార్గదర్శకులని వీరు ఉగ్గడించారు.

విత్తనాల అమ్మకం, ఎరువుల పరిశ్రమ, క్రిమి సంహారక రసాయనాలపరిశ్రమవంటి పెద్దపరిశ్రమలు లేవని రైతులు అసంతృప్తిని వెల్లడించినట్లు వీరు చెప్పారు.

భారత దేశానికి డెన్మార్కు సహాయం

ఆహార పదార్థాల కొనుగోలుకు 8 కోట్ల క్రోనారులు ఇవ్వదలచి

కోపెన్‌హేగన్, ఏప్రిల్ 18

డెన్మార్కు ప్రభుత్వం, ఆహార పదార్థాల కొనుగోలుకుగాను మూడు కోట్ల క్రోనారులు (15 జతల స్టెర్లింగులు) భారతదేశానికి అప్పుఇవ్వటానికి నిశ్చయించింది. దీనిపై వడ్డీ కూడా వసూలు చేయరాదని తమ ప్రభుత్వం నిశ్చయించినట్లు డేనిష్ విదేశాంగ మంత్రి ప్రకటించారు.

డేనిష్ ప్రభుత్వ చట్టాల ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆహార పదార్థాల కొనుగోలుకు అప్పివ్వకూడదు. అందుచేత భారత దేశానికి అప్పుఇవ్వటానికి వీలుగా డేనిష్ ప్రభుత్వం పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి నిశ్చయించింది.

ఐంగారు కంట్రోలు ఉత్తర్వును రద్దు చేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

అఖిలభారత స్వర్ణకార సంఘ ప్రతినిధివర్గం నేడు కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్‌ను కలసి బంగారుకంట్రోలు ఉత్తర్వును ప్రభుత్వంచే ఉపసంహరింపచేయాలని కోరారు.

ఈ ఉత్తర్వు తొలగింపునకై ఈనెల ఏప్రిల్ ఆఖరువారంలో దేశవ్యాప్తముగా ఆందోళనను ప్రారంభించనున్నది.

విద్యుచ్ఛక్తి కొరత

ప్రైవేటు సారిశ్రామికులకు కిరాయపై డీజిల్ జనరేటింగ్ సెట్లు సరఫరా

హైదరాబాద్, ఏప్రిల్ 18

రాష్ట్రంలో జలవిద్యుచ్ఛక్తి రిజర్వాయర్ల నీటిమట్టాలు తక్కువైన కారణంగా విద్యుచ్ఛక్తి సరఫరాలో తీవ్రమైన తగ్గింపుఏర్పడిన దృష్ట్యా ఏర్పడిన పరిస్థితిని గూర్చి ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది. విద్యుచ్ఛక్తి తగ్గింపు ఫలితంగా అనేకఫ్యాక్టరీలలో ఉత్పత్తిని తగ్గించి, పనివారలనుతాత్కాలికంగా తొలగించడానికి చర్యలుతీసుకునేస్థితి ఏర్పడింది. ఫ్యాక్టరీయజమానులు ఉత్పత్తితగ్గింపుద్వారా నష్టపోవడాన్ని కార్మిక క్లిష్టపరిస్థితులను, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి వీలుగా ప్రైవేటురంగంలోని పరిశ్రమదారులు స్వయంగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసుకోవానికి అనుమతి ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డుతో సంప్రదించి ప్రభుత్వము నిర్ణయించింది. అటువంటి జనరేటింగ్ సెట్లకై ఎటువంటి నిర్బంధాలు లేకుండా ఉచితంగా విద్యుచ్ఛక్తిబోర్డు వర్క్షాప్లు జారీచేస్తుంది. పెద్దపెట్రోలుశాఖర్మాలకు తొలగింపు, పనిమానివేతలవంటి పరిస్థితులను అధిగమించడానికి వీలుగా స్వయంగా విద్యుచ్ఛక్తి ఉత్పాదన చేయదలచుకున్న ఆసక్తిగల మేనేజ్‌మెంట్లకు సరసమైన జనరేటర్లకు రేటింగ్ సెట్లను కిరాయపై రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు సరఫరాచేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డునుండి కిరాయపై డీజిల్ జనరేటింగ్ సెట్లను పొందడానికి సంబంధించిన నియమనిబంధనలకు యితర వివరాలను హైదరాబాదు పరిగార్డులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుచ్ఛక్తిబోర్డు మూడవ రెండు టుఇంజనీరు చెక్కికలిసి పొందవచ్చు.

--

రాజస్థాన్ ఉద్యోగుల కరువుభత్యం హెచ్చింపు

జైపూర్, ఏప్రిల్ 18

ఏప్రిల్ మొదటి తేదీనుండి రాజస్థాన్ ప్రభుత్వ ఉద్యోగులకు తాత్కాలికముగా కరువుభత్యము పెంచబడుతుందని ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా రాష్ట్రశాసన సభలో తెలిపారు. రు 90 కి లోపు వేతనం కలవారికి రు. 5 కరువుభత్యంలో పెంచబడుతుంది రు 90 నుండి రు. 150 వేతనంకలవారికి కరువుభత్యంలో రు. 10 పెంచబడుతాయి.

....

సగరంలో శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన

ఏప్రిల్ 16 న కమిటీ ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 18

ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం హైదరాబాద్‌లో ప్రతిష్ఠాపన చేయబడనున్నది.

ఏప్రిల్ 16న జరిగే సమావేశంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు గాను ఒకకమిటీ ఏర్పాటవుతుంది. ఆ సమావేశాన్ని రాష్ట్రడిప్యూటీస్పీకర్ శ్రీ వాసుదేవ కృష్ణాజీ వాయక్ ఏర్పాటు చేస్తున్నారు. కమిటీ ప్రధాన పోషకులుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, అధ్యక్షులుగా అర్థికమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ఉంటారు.

బొంబాయి శిల్పి ఒకరు తయారు చేసే శివాజీ విగ్రహానికి 70వేలు ఖర్చు అవుతుంది.

ప్రజలు ఐక్యంగా క్రిమిశిక్షణతో మెలగాలని ప్రధాని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

ఆహార రంగములో స్వయం సమృద్ధతనుసాధించుటకై ఐక్యంగా పటుదలతో కృషిచేయాలని ప్రధాని శ్రీమతిగాంధీ నడుపబడుతున్నారు.

జలియన్ వాలాబాగ్ సంస్మరణదినవ సందర్భంగా ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పరచిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆహారధాన్యాలపై ఇతర దేశాలపై మనం ఆధారపడినంతకాలం గొప్పజాతిగా భారతదేశం తన అర్హతకు తగిన ప్రతిపత్తినిపొందజాలదని ప్రధాని అన్నారు.

47 సంవత్సరాల క్రితము ఈరోజు అమృత్‌సర్‌లో జలియన్ వాలాబాగులో దేశ స్వాతంత్ర్యము కొరకు అసువులు బాసిన స్వాతంత్ర్య వీరులకు శ్రీమతి గాంధి శ్రద్ధాంజలి ఘటించారు. ఇంకా వారి ఆకాంక్షలను ఆశలను మనము పూర్తిచేయవలసి ఉన్నదన్నారు.

రాజకీయ స్వాతంత్ర్యాన్నిమనము సాధించినా ప్రజల ఆర్థిక సంక్షేమము ఇంకా చాలా దూరముగానే ఉన్నదని దేశపు వివిధ ప్రాంతాలలో ఇటీవల అలజడులు హింసా చర్యలు చెలరేగడము మనలను బలహీన పరచేవిగా ఉన్నాయని అన్నారు.

85 నిముషాలసేపు చేసిన ప్రసంగములో మనదేశానికి ఇంకా విదేశీదురాక్రమణ ప్రమాదము తొలగి పోలేదని హెచ్చరించారు. మనపట్ల శత్రుత్వ భావాన్నికలిగి ఉన్న దేశాలు ప్రయోగించే వాక్యము మాని మనము కెచ్చిపోరాదని విదేశీ దురాక్రమణను సమర్థముగా ఎదుర్కొనగలశక్తిని సంపాదించాలని కోరారు ప్రధాని శ్రీమతి గాంధి. ఐక్యముగా క్రమశిక్షణతో మెలగడముద్వారా దేశరక్షణకు ప్రజలు నిర్మాణాత్మకముగా తోడ్పడాలన్నారు.

తాము ఇటీవల జరిపిన విదేశాల పర్యటనలో భారతదేశమువట్ల చాలా సుహృద్భావము కాన్పించినదన్నారు. తాము దర్శించిన దేశాల నాయకులంతా భారత దేశము ఆహార స్వయం సమృద్ధతను సాధించాలని పదే పదే హెచ్చరించారన్నారు.

ప్రపంచంలోకొన్ని దేశాలేఆహారంలో మిగులు దేశాలుగాఉన్నాయి. మిగతా దేశాలు వానిపై నే తమ ఆహార అవసరాలకు ఆధారంగా ఆధారపడటం జరుగుతున్నది. అందువల్లఆహారకొరతపెరుగుతున్నది. తద్వస్థ్యా మనం శీఘ్రగతిన ఆహార స్వయంసమృద్ధతను సాధించుకోవాలి. మనదేశ ప్రజల ఆహార అలవాట్లుగూడా మారాలని ప్రధాని కోరారు.

మేదినోత్సవ సెలవునకు షరతు

కార్మికులు మరొకశలవుదినంనాడు పనిచేయాలని ప్రభుత్వసూచన

హైదరాబాదు, ఏప్రిల్ 18

మరొక శలవుదినంనాడు పనిచేయుటకు ఒప్పుకొన్నచో కార్మికులకు మేదినోత్సవసందర్భంలో మే ఒకటవ తేదీన శలవు ఇవ్వవచ్చని రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు పారిశ్రామికసంస్థల యజమానులకు సూచించాయి. ప్రభుత్వ యాజమాన్యములో నడిచే పరిశ్రమలకు కూడా ఈ సూచన వర్తిస్తుంది.

గరల్ గైడ్లు, బాలభటుల ప్రపంచ కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

గరల్ గైడ్లు బాలభటుల ప్రపంచ సమాఖ్య పూనాలో గరల్ గైడ్సు బాలభటులకొరకు "సంగం" అన్నపేరట ప్రపంచకేంద్రాన్నొకదాని ఏర్పాటు చేస్తున్నది. ఆసియాఖండంలో ఇటువంటి కేంద్రాన్ని యేర్పాటుచేయటం ఇదే మొదటిసారి. ప్రపంచములో యేర్పాటుచేయబడిన కేంద్రాలలో ఇది నాల్గోది. మిగతా మూడు కేంద్రాలు "ఆవర్ ఛాలట్" అన్న కేంద్రాన్ని 1932లో స్విట్జర్‌లాండులోనూ, "ఒలావా హౌస్" అన్న కేంద్రాన్ని 1932లో లండన్‌లోనూ, "ఆవర్ కజానా" అన్న కేంద్రాన్ని 1957లో మెక్సికోలోనూ యేర్పాటు చేశారు

ఈకేంద్రాన్ని యేర్పాటు చేయటానికిగాను భారత ప్రభుత్వం సమాఖ్యకు రెండులక్షల రూపాయల గ్రాంటుగా ఇచ్చింది. మహారాష్ట్ర ప్రభుత్వము ఇందుకుగాను ఏడున్నర ఎకరాలు భూమిస్థలాన్ని, ఒక లక్ష రూపాయలు గ్రాంటు యిచ్చింది.

కేంద్ర విదేశ వ్యవహారాలమంత్రి హాయిదరాబాదురాక

హైదరాబాదు, ఏప్రిల్ 18

కేంద్ర విదేశవ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ 66 ఏప్రిల్ 16వ తేదీన ఉ 11-00 గంటలకు ఢిల్లీనుండి విమానంలో హైదరాబాదువస్తారు. ఏప్రిల్ 17 మధ్యాహ్నం 3 గంటలదేరి ఢిల్లీ వెళ్ళుతారు హైదరాబాదులో ఆయన లేక్‌వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు.

తైచుంగ్ నేటివ్ పరివల్ల ప్రోత్సాహకర ఫలితాలు

పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించిన పార్లమెంటు సభ్యుల వెల్లడి

కాకినాడ, ఏప్రిల్ 18

ప్యాకేజీ కార్యక్రమం క్రిందవున్న పశ్చిమ గోదావరి జిల్లాలో తైచుంగ్ నేటివ్ 1 వరి సాగుబడి సభ్యులితాలను ఇచ్చిందని ఇటీవల ఈ ప్రాంతాలలో పర్యటించిన పార్లమెంటు సభ్యులు తమ అభిప్రాయం తెలిబుచ్చారు.

కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీల సభ్యులయిన 12మంది పార్లమెంటుసభ్యులు తైచుంగ్‌నేటివ్ వరి విధానం సాగుబడిపుట్ల ప్రాంతాలలో ఇటీవల పర్యటించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఈ వరి విధానం సాగుబడి తమను బాగా ఆకర్షించిందని ఈ సభ్యులు పత్రికా విలేకరులతో చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో 1964 రెండో పంటకాలం నుండి తైవాన్ నుండి తైచుంగ్‌నేటివ్-1 వరి విత్తనాలను వాడారు.

తమకు విత్తనాలు ఇతర సామగ్రి సరఫరాచేస్తే ఉత్పత్తిని పెంచగలమని రైతులు పార్లమెంటు సభ్యులతో చెప్పారని తెలుస్తున్నది. ఈ ప్రాంతాలలో ఎం.పి లను నిర్వహించిన వారు రాష్ట్ర ప్రాజెక్టు అధికారి శ్రీరత్నం, రాష్ట్రవ్యవసాయశాఖ జాయింట్ కమిషనర్ శ్రీ జి.వి. చలం తైచుంగ్ నేటివ్ విత్తనాల గురించి వివరించి చెప్పారు.

....

పంటభూమి తగ్గినా పంట పరిమితి పెరుగుదల

హైదరాబాదు, ఏప్రిల్ 18

ఆహారవ్యవసాయపంటలు పండించే భూవిస్తీర్ణం తగ్గినా 1963-64, 1964-65 సంవత్సరాలమధ్య పండిన పంట పరిమాణం పెరిగినట్లు అధికార అంచనాలు తెలుపుతున్నాయి.

పంట భూవిస్తీర్ణం 38 శాతం తగ్గినా పంట 408 శాతము పెరిగింది.

చెక్ పండర్శనకు ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షునకు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

చెక్ ప్రధాని జోసఫ్ లెనార్టు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్‌కు తమ దేశాన్ని సందర్శించవలసినదిగా ఆహ్వానించారు. వీరు చెక్ ప్రధాని ఆహ్వానాన్ని అంగీకరించారు.

నాగాలు ఢిల్లీకి వచ్చి సుఖాషణలు జరపడమే పరిష్కారానికి దారి నిచ్చిందని తెలిపారు.

పేద్పల్, రాజేంద్రనగర్లలో లఘు పరిశ్రమల ఏర్పాటు

రెండు స్కీములకూ రాష్ట్ర ప్రభుత్వంచే ఐదు లక్షల రూపాయల మంజూరు

హైదరాబాదు, ఏప్రిల్ 18

హైదరాబాదు జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశ్యముతో నగరానికి ఉన్న కొన్ని గ్రామాలలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ పరిశీలనలు జరిపింది. తేలికరకం ఇంజినీరింగు, లఘు పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పరిశీలనలు జరిగాయి.

ఈ పరిశీలనలవల్ల తేలిన సమాచారాన్నిబట్టి జిల్లాలోని ఎనమిది పంచాయతీ సమితులు ఒక్కొక్కదానిలో ఒక్కొక్క లఘుపరిశ్రమ ఏర్పాటు చేయాలని నిశ్చయమైనది.

యంత్రపరికరాల సహాయముతో నడిచేలఘుపరిశ్రమను మేడ్చలులోనూ, సిమెంటు పైపులూ, మొసాయికు టైల్సు పరిశ్రమ రాజేంద్రనగరులోనూ ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఏర్పాటు చేయాలని సూచించబడింది.

ఈ రెండు స్కీములకూ రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కాంక్షను కేటాయించింది. ఈ పథకాల నిర్వహణ జిల్లా పరిషత్తుల ద్వారా జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల పారిశ్రామికీకరణలో జిల్లా పరిషత్తులు విశేషముగా పాల్గొనాలనేఅభిప్రాయంతోనే ఇట్టి నిర్ణయం జరిగింది.

భారత ప్రధానికి మైకేల్ స్కాట్ విజ్ఞప్తి

తన పరిస్థితిని స్పష్టీకరించడానికి అవకాశం ఇవ్వాలిట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

భారత ప్రభుత్వం తనపై అంతిమ నిర్ణయం తీసుకొనేలోగా తనపరిస్థితిని తన ఇటీవలి చర్యలను స్పష్టంగా వివరించడానికి అవకాశం ఇవ్వవలసిందని రెవరెండ్ మైకేల్ స్కాట్ భారత ప్రధానిని కోరారు. స్కాట్ నాగాలాండ్ శాంతిసంఘం సభ్యులు.

భారత దేశానికి, నాగాలకు మంచి జరగాలనే తాను కృషి జరుపుతున్నానని, తనను అపార్థం చేసుకొన్నా తన కార్యకలాపాలు అందరికి సుస్పష్టమని స్కాట్ వివరించారు

శాంతి సంఘంలో పనిచేయడానికి అనుమతించినందుకు తన కృతజ్ఞతలు తెలియజేస్తూ నాగాల - భారత ప్రభుత్వం మధ్య శాంతిసామరస్యాలకు కృషి చేయగలనని స్కాట్ హామీ ఇచ్చారు.

ప్రస్తుత చర్చలపై స్కాట్ తన అభిప్రాయం వెలిబుచ్చుతూ రహస్య

ప్రబలుతున్న అవినీతి

సదాచారసమితి సభలో పలువురు వక్తల వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 18

సంయుక్త సదాచార సమితి ఆధ్వర్యాన సదాచార దినోత్సవము నగరములో జరిగింది. ఈ సందర్భములో ఏర్పాటైన బహిరంగసభను హైదరాబాదు స్టేటు మాజీమంత్రి శ్రీ అరవముదు అయ్యంగార్ ప్రారంభించారు.

అవినీతి ఉత్తమ ప్రభుత్వం పాలిటి చీడపురుగని శ్రీఅయ్యంగారుఅన్నారు. లంచాలు పుచ్చుకొనేవారు దేశములో అవినీతి వ్యాపిక్కి తోడ్పడు తున్నారన్నారు. అవినీతి నిర్మూలనకు ప్రభుత్వము చేస్తున్న కృషి ఫలించటము లేదన్నారు ఉన్నత వర్గాలవారే పెద్ద హోదాగల లంచాలు తీసికొనమరిగారని, వీరిని అదుపులో పెట్టకుండా, చిన్నవారిమీద దాడిచేసి శిక్షిస్తున్నారని శ్రీ అయ్యంగార్ అన్నారు.

సదాచార్ సమితి అధ్యక్షులు శ్రీ నరసింగరావు ప్రసంగిస్తూ సదాచార ఉద్యమానికి తగినంత ప్రాధాన్యత లభించనందుకు తీవ్రనిరాశను వ్యక్తం చేశారు. అవినీతి ప్రబలముగా ఉన్నదిగనుక దాని నిర్మూలన సాధ్యముగాదని వీరు శాపిస్తున్నారన్నారు.

అవినీతి విద్యాసంస్థలకు కూడా వ్యాపించటముపై వీరు ఆందోళనను వ్యక్తము చేశారు. పరీక్షల ప్రశ్నాపత్రాల అమ్మకము, కొనుగోలూ జరుగుతున్నాయని వీరన్నారు. ఇది చాలా ప్రమాదకర పరిణామమని చెబుతూ, భావి పౌరుల మనస్సును ఇది మలినము చేస్తుందన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మీర్ అస్గర్ అలీఖాన్ అవినీతి నిర్మూలనలో సమితికి సహాయ పడమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారులకు లంచమియకూడదని ప్రజలు నిశ్చయిస్తే పరిస్థితి బాగుపడుతుందన్నారు

బియ్యం దొంగ వ్యాపారి అరెస్టు

హైదరాబాదు, ఏప్రిల్ 18

ఇత్తెబార్ చౌక్‌లోని భాజామొహిద్దీన్ అను వారిని బియ్యం దొంగ మార్కెట్టులో అమ్ముతున్నాడన్న నేరారోపణపై ఇంటెలిజన్స్ శాఖ వారు అరెస్టు చేశారు.

వీరివద్ద 72 దొంగ రేషన్ కార్డులు పట్టుబడ్డాయి. వాటిపై ఇతడు రెండు వేల యూనిట్ల ఆహార ధాన్యాలు తినికోవచ్చును.

ఈ కేసుపయి విచారణ జరుగుతున్నది.

లక్ష్మయ్య అనే రేషన్ షాపు యజమాని రేషనును అక్రమంగా విక్రయిస్తున్న నేరానికి ఏడవ నగర మేజిస్ట్రేట్ రు. 150 జరిమానా విధించారు.

రాష్ట్రంలోనికరువుప్రాంతాలకు ఆహార పదార్థాల కోటాలు

ముఖ్యమంత్రితో చర్చించినమీదట ఆహారశాఖ అధికారులు నిర్ణయించినట్లు వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 18

ఆహారశాఖ అధికారులూ, ముఖ్యమంత్రి చర్చలఅనంతరం, దిగువసూచించిన పరిమాణంలో కరువుకు గురయిన జిల్లాలకు ఆహార పదార్థాలు సరఫరా చేయాలని నిశ్చయించబడింది.

అనంతపురం జిల్లా: బియ్యం 4 వేల టన్నులు; గోధుమ వెయ్యి, మైదా వెయ్యి టన్నులు.

కర్నూలుజిల్లా: బియ్యం 2 వేల టన్నులు; గోధుమ 500 టన్నులు, మైదా 500 టన్నులు.

కడప: బియ్యం 2,500 టన్నులు; గోధుమ వెయ్యి టన్నులు, మైదా 5 వందల టన్నులు.

ఖమ్మం: బియ్యం 3 వేల టన్నులు, గోధుమ 5 వందల టన్నులు, మైదా 5 వందల టన్నులు.

నల్గొండ: బియ్యం 2,500 టన్నులు; గోధుమ 5 వందల టన్నులు, మైదా వెయ్యి టన్నులు.

ఆదిలాబాదు: బియ్యం 1500 టన్నులు, గోధుమ 5 వందలటన్నులు మైదాలో ఏమీలేదు

హైదరాబాదుజిల్లా; బియ్యంవెయ్యి టన్నులు, గోధుమ 5వందల టన్నులు మైదా 5 వందల టన్నులు.

విశాఖపట్టణం: బియ్యం 4 వేల టన్నులు; గోధుమ 5వందల టన్నులు, మైదాలో 5 వందల టన్నులు.

చిత్తూరు: బియ్యం 4వేల టన్నులు గోధుమ వెయ్యి టన్నులు, మైదా వెయ్యి టన్నులు.

ఈసరుకులు ఆయా జిల్లాలకుతరలించటంమేమాసంలో పారంభమవుతుంది,

శ్రీసుందరయ్యవగైరా 38 డిటెన్యూల విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 18

అతివాద కమ్యూనిస్టు ముఖ్యుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యను మరి 38 మంది అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలనూ విడుదల చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

భారతరక్షణ నిబంధనలకింద వారు నిర్బంధింపబడ్డారు.

సుప్రీంకోర్టు ముందు దాఖలు చేసిన హేబియస్ కార్పస్ దరఖాస్తు విచారణ సందర్భంగా శ్రీసుందరయ్య ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. ఆయన విడుదలనుగురించిన వర్తమానం. ఉత్తర్వులు ఢిల్లీకి పంపబడ్డాయి.

దేశంలో అశాంతర పరిస్థితి ప్రకటింపబడిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో 200 మంది అతివాద కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారు. వీరిలో 73 మందిని మూడు జట్లుగా ఇప్పటికి విడుదల చేశారు.

గుంటూరు నుండి రాయి

ప్రభాత్ టాకీస్

ఇంపీరియల్ పిక్చర్స్ అర్పించు (మహాత్మా)

నేడే సా॥ 6-00 నుండి ప్రారంభం

శ్రీ రాజరాజేశ్వరి వారి

చదువుకున్న భార్య

దర్శకత్వం: కె.వి. నాగభూషణం

తారా: కాంతారావు, జగ్గయ్య, నాగయ్య, రమణారెడ్డి, చలం, ప్రభృతులు. శారద, వసంతి, సూర్యకాంతం.

జగత్ టాకీస్

సైదాబాద్, హైదరాబాద్

ఆటలు: 6.00, 9.15

నేటి రాత్రి

మానవ జీవిత శక్తియుక్తులకన్న మానవత్వమే మిన్నయిని నిరూపించే చిత్రం

శ్రీ దేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సంగీతం:

స. పుల్లయ్య ఘంటసాల

నిర్మాత: తోట సుబ్బారావు

తారా: యన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, యల్. విజయలక్ష్మి, ఛాయాదేవి, ముక్కామల, పద్మనాభం, శోభన్ బాబు, రాజ్ బాబు, అల్లు రామలింగయ్య.

కమల్ సాగర్

హైదరాబాద్

అంజలి-సంగారెడ్డి

ఆటలు: 2-15, 6-00, 9-30

అన్ని థియేటర్లలో ఆటల వేళలలో అడ్వాన్స్ బుకింగ్.

అంజలిలో డిలక్స్ తరగతికి.

మరియు లక్ష్మీటాకీస్-వరంగల్

పూర్ణా పిక్చర్స్ రిలీజ్

పోస్టువ్వాలా సంస్కృతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

వారణాసి "సంస్కృత" విశ్వవిద్యాలయ పదవ వార్షికోత్సవ సందర్భముగా వైస్ ఛాన్సలర్ శ్రీ యస్. యన్. యమ్ ప్రసంగిస్తూ తమ విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో పోస్టుద్వారా సంస్కృత భాషను బోధించే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నదని, ఇందుకుగాను దేశములోనే గాక సంస్కృత విజ్ఞానమున్న విదేశాలలో గూడా కేంద్రాలను ప్రారంభించటానికి సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు.

సంస్కృతాన్ని అభ్యసించటానికి విదేశీయులందరూ ముందుకు వస్తున్నారని, ప్రస్తుతము తమ విశ్వవిద్యాలయములో బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఇటలీ, అమెరికా, రష్యాలకు చెందిన విద్యార్థులు సంస్కృతాన్ని అభ్యసించుచున్నారని శ్రీ త్రిపాఠి తెలియపరిచారు. (యు. పి. యస్)

చాంద్రమాన విరాభిప సంవత్సరం

వైశాఖ కృష్ణ నవమి

ప 2-3 శ్రవణం ౨ 1-59

తెవ 4.20 నుంచి శూన్యతిథి

(శాలివాహనశకము: 24-1-1888)

14-4-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35250

14 ఏప్రిల్ 1966 గురువారం

పాకిస్తాన్ సైన్యం - చైనా ప్రభావము

—(o)—

ఇంతవరకు అమెరికా ఆయుధ సంపత్తి మీద ఆధారపడి ఉండి, అమెరికా ప్రభావానికి అధీనంగా లోనయిన పాకిస్తాన్ సైన్యము యిప్పుడు క్రమక్రమంగా కమ్యూనిస్టు చైనా ప్రభావములోనికి వచ్చుచున్నట్లు సైనిక పరిశీలకులు భావించుచున్నారు. పాకిస్తాన్ సైన్యము క్రమక్రమంగా కమ్యూనిస్టు చైనా ప్రభావము లోనికి వచ్చుచున్నదని సైనిక విషయాలలో అభిజ్ఞులయిన వారు చేయుచున్న యీ ఊహాగానాలు మనకు ఆశ్చర్యము కలిగించవలసిన అవసరము లేదు. మత దురహంకార పూరితమైన తన ప్రయోజనాలను సాధించడానికొరకు పాకిస్తాన్ యెటువంటి విధానాలనయినా అవలంబించగలదు; యెవరితోనైనప్పటికిని చేతులు కలుపగలదు. తమద్దరయిదివరకే కమ్యూనిస్టు చైనా ఆయుధాలు కలవని, కమ్యూనిస్టు చైనా నుండి తాము యింకను ఆయుధాలు సంపాదించగలమని పాకిస్తాన్ పాలకులు స్వయముగా ప్రకటించినారు. ఈ ప్రకటన ఆధారముగా, పాకిస్తాన్ — కమ్యూనిస్టు చైనాల సైనిక సంబంధాల మీద సైనిక పరిశీలకులు రకరకాల ఊహాగానాలు చేయుచున్నారు.

నిజానికి వీటిని ఊహాగానాలని అనవలసిన పనిలేదు; పాకిస్తాన్ - చైనాల సైనిక సంబంధాలు, అపవిత్రమైన స్నేహము, కమ్యూనిస్టు చైనా నుండి పాకిస్తాన్‌కు అందుచున్న సైనిక సహాయము యథార్థమైన విషయాలే. కొద్దిరోజుల క్రిందట తమ జాతీయ దినోత్సవము సందర్భములో, రావల్పిండిలో, పాకిస్తాన్ పాలకులు తమవద్దనున్న చైనా టాంకులను, మిగ్ విమానాలను కొన్నింటిని బహిరంగముగా ప్రదర్శించినారు. అయితే యీ ప్రదర్శనలో కనుపించినవి కొన్ని మాత్రమేనని, యింతకంటె యెక్కువ సంఖ్యలో చైనా టాంకులు, విమానాలు పాకిస్తాన్‌వద్ద ఉన్నవని, వీటి వివరాలను పాకిస్తాన్ వెల్లడించడములేదని సైనిక పరిశీలకులు అభిప్రాయపడుచున్నారు. అంతేగాక, టాంకులు, విమానాలకు తోడుగా పదాతిసైన్యానికి అవసరమైన యితర ఆయుధ సామగ్రిని గూడ కమ్యూనిస్టు చయినా పాకిస్తాన్‌కు అందించుచున్నదని స్పష్టముగా తెలియుచున్నది. పాకిస్తాన్ సైన్యములోని కొంత భాగానికి చయినా సైనికాధికారులు గెరిల్లా యుద్ధశిక్షణ నిచ్చిన విషయము, పాకిస్తాన్ వైమానికులు కొందరు చయినాలో మిగ్ శిక్షణ పొందిన సంగతి యిదివరకే బయటపడినవి.

మొత్తానికి సైనికముగా గూడ పాకిస్తాన్ కమ్యూనిస్టు చయినాకు దాసోహముగా తయారయినది; పాకిస్తాన్ సైన్యము మీద అమెరికా ప్రభావాన్ని తగ్గించివేసి తన ప్రభావాన్ని యెక్కువ చేయడానికి చయినా పన్నుతున్న కుట్రలు సఫలమగుచున్న సూచనలు కనుపించుచున్నవి; యిది అమెరికా సైనిక, రాజకీయ విధానానికి తీవ్రమయిన విఘాతము కమ్యూనిస్టు చయినాకు వ్యతిరేకముగా అమెరికా గడచిన పదిహేడు సంవత్సరాల నుండి పాకిస్తాన్‌కు చేసిన కోట్లరూపాయల సైనిక సహాయము చివరకు యీ విధముగా బూడిదలో పోసిన పన్నీరయినది. ఇంత జరిగిన పిమ్మటికిని అమెరికా యిప్పటికి గూడ పాకిస్తాన్‌కు వాస్తవికమయిన, దృఢమయిన వైఖరిని అవలంబించక పోవడము కేవలము విచారకరమే కాదు ప్రమాదకరము గూడ. మెల్లమెల్లగా కమ్యూనిస్టు చయినా తాయ్మెంట్ ఒప్పలదానికి భంగము కలిగించుచున్నది. ఈ పరిణామాన్ని మనము జాగ్రత్తగా గమనించవలసి యుండును.

బాపూజీ యువజన సంఘం ప్రారంభోత్సవం

స్థానిక బస్తీ చిత్రాల నగర్ నామకరణం

హైదరాబాదు, ఏప్రిల్ 18

కవాడిగూడలోగల చిత్రాల నగరులో శాసనసభ్యుడు శ్రీ టి. అంజయ్య గత ఆదివారము సాయంత్రం బాపూజీ యువజన సంఘాన్ని ప్రారంభోత్సవము జరిపారు.

బాపూజీ యువజన సంఘము ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నరసింహ ప్రసంగిస్తూ తమ బస్తీలో నురుగుదొడ్డి నిర్మాణము జరుగలేదని, నీటియెద్దడి ఏర్పడినదని సత్వరచర్యలు తీసుకోవలసిన పురపాలక సంఘ సభ్యుడు శ్రీ ఎ. ముత్తయ్య గౌడుకు విజ్ఞప్తి చేశారు. రేషన్ షాపులలో పేదప్రజలకు నియ్యము దొరకడము చాలా కష్టముగా ఉన్నదని ఆయన చెప్పారు.

శ్రీ టి. అంజయ్య, శ్రీ ఎ. ముత్తయ్యగౌడు ఉపన్యసిస్తూ స్థానిక ప్రజల ఇబ్బందులను తొలగించడానికి శక్తివంచన లేకుండ కృషి చేయగలమని హామీ ఇచ్చారు.

శ్రీ ఆర్. పోచయ్య స్థానిక ప్రజల ఇబ్బందులను ఎదుర్కోవాలని, దళిత జాతీయ సంఘ నాయకులు ఐక్యమత్యాన్ని అలవరచుకోవాలని ఉద్బోధించారు.

ఈ బహిరంగసభలో శ్రీ ఇ. డి. మల్లేశ్ సూరిసిందర్, జి. నర్సింహ్మా మొదలగు బస్తీ కార్యకర్తలు ఉపన్యసించారు. ఈబహిరంగసభకు శ్రీ ఎ. ముత్తయ్యగౌడు అధ్యక్షత వహించారు.

పేద ప్రజల సహాయార్థం చిత్రాల నిర్వాహ్మ భూదానము చేసినందుకు శ్రీ ఎ. ముత్తయ్యగౌడు చిత్రాల నగర్ అని నామకరణము చేశారు.

హిందూ కుష్ఠు నివారణ సంఘం

హైదరాబాదు ఏప్రిలు 18

దేశములో కుష్ఠు రోగులతో నగరమంతా ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో ఉన్నారు. ఈ విషయం హిందూ కుష్ఠు నివారణ సంఘం వారి 1966వ వార్షిక నివేదికలో పేర్కొనబడింది.

రాష్ట్రములో 5.2 లక్షల మంది రోగులున్నారనీ, వీరిలో అధికసంఖ్యాకులు కోస్తాజిల్లాలలో వున్నారనీ రిపోర్టులో వివరించబడింది. కొన్ని జిల్లాలలో ప్రజలకు ఈ వ్యాధికల్లటి ప్రమాదమూలేదని కూడా రిపోర్టులో పేర్కొనబడింది.

ఈస్థానికరణ పూర్తిసమావేశంనిన్న రాష్ట్రగవర్నరు శ్రీ కట్టా ధాను పిళ్ళై అధ్యక్షతన జరిగింది.

సభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శరణాము ప్రసంగించారు. (సమాప్తం)

విజయపురి లారీ ప్రమాదంలో ఇద్దరి మృతి

హైదరాబాదు, ఏప్రిల్ 12

నల్గొండజిల్లా విజయపురిలో జరిగిన లారీ ప్రమాదములో ఇద్దరు కూలీలు మరణించారు.

రెండులారీలు ఢీకొనుట చేత ఈ ప్రమాదం సంభవించింది.

విదేశాలకు ఆల్ ఇండియా రేడియో ప్రసారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

విదేశాల కోసము ఆల్ ఇండియా రేడియో ప్రత్యేకముగా నిర్వహిస్తున్న ప్రసారాలు ఆయాదేశాలలో సరిగా వినవడటములేదని ఇటీవల ప్రభుత్వ దృష్టికి తీసుకురావటము జరిగింది.

మధ్య ఆసియా, ఆగ్నేయఆసియా, దూరప్రాచ్యము, అరబ్ దేశాలకు ప్రత్యేకముగా చేస్తున్న ప్రసారాలు, ఆయాదేశాలలో నివసిస్తున్న భారతీయుల కోసమైచేసే భారతీయ భాషా కార్యక్రమాలు సరిగా వినవడటము లేదని లోతులు పిరాదు చేశారు అదే దేశాలకు చైనా, పాకిస్తాన్‌లు చేస్తున్న ప్రసారాలు ఎంతో స్పష్టముగా ఉంటున్నాయని, కారణముగా భారత దేశాన్ని గూర్చి, ప్రభుత్వాన్ని గూర్చి భారతీయ ఆకాశవాణి ద్వారా తెలుసుకోవటము ఇష్టమువటము అటుంచి శత్రుదేశాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారానికి చెవొగ్గటము జరుగుతున్నదని తెలుస్తున్నది.

చైనా-పాకిస్తాన్‌లు విదేశాలకుచేసే ప్రసారాలు చాలా శక్తిమంతమైనవి; భారతదేశాన్ని ఉత్పత్తిచ్యాయికి అడిపోసుకోటానికి, ఆయాదేశాలకు విరుద్ధ అభిప్రాయము కలిగించటానికి, వాటి కవి ఎంతో తోడ్పడుతున్నవి

రేడియోద్వారా భారత దేశంపై ఆయాదేశాలు సాధిస్తున్న దుష్ప్రచారసమరాన్ని అరికట్టటానికి ప్రభుత్వము తీవ్రముగా యోచన చేస్తున్నది. అంతేగాక, విదేశాలకు గాను ప్రసారాల లోపము శక్తిమంతమైన ట్రాన్స్‌మీటర్లను కొనుగోలు చేసేందుకు నిర్ణయము జరిగింది.

(యు. పి. యస్)

కర్నూలుజిల్లాలో నీటి ఎద్దడి

నీటికొరకు ప్రజలు రైలును ఆటకాయించినట్లు వార్త

హైదరాబాదు, ఏప్రిల్ 18

కర్నూలు జిల్లాలోని ఒకప్రదేశంలో రైలును ఆపి, ఇంజనులోని నీటిని ఇమ్మని ఆటకాయించిన సంఘటన ఒకటి నేడు వెల్లడైంది

కర్నూలు జిల్లాలోని కొన్ని గ్రామాలలో నీటికి కరువు ఏర్పడింది.

పోలీసులు జోక్యం గలిగించుకొని పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

నీటియెద్దడి ఏర్పడిన గ్రామాలకు జిల్లాకలెక్టరు నీటిని లారీలమీద పంపుతున్నారు అనీరు తమ ఎటూ చాలటంలేదని గ్రామస్తులు అంటున్నారు,

ఈ సంఘటన జరిగిన తర్వాత అవాంఛనీయ పరిణామాలు జరుగకుండా రైలేసిబ్బంది పోలీసులూ కాపలాకాస్తున్నారు.

ఎగుమతులు పెంచాలని పాక్ నిర్ణయం

మూడోపంచవర్ష ప్రణాళిక

పెట్టుబడుల కోసం

కరాచీ ఏప్రిల్ 18

మూడోపంచవర్ష ప్రణాళిక పెట్టుబడికొరకు ఎగుమతులను అత్యధికంగా పెంచించి విదేశ మారక ద్రవ్యాన్ని ఆర్జించాలని పాకిస్తాన్ ప్రభుత్వము నిర్ణయించింది.

ఈ విషయమై పాక్ వాణిజ్య మంత్రి గులాం ఫారక్ గురువారము నుండి ఒకనెల రోజులపాటు విదేశాలలో పర్యటించనున్నారు. ఈయన సౌదీ అరేబియా, రియాద్, అమ్మాన్, తెహరాన్, పారిస్, బాన్, లండన్, ప్రేగ్ దేశాలను సందర్శించనున్నారు.

ఆకస్మాత్తు వచ్చే ఆదివారమువాడు ఆర్థికమంత్రి మహ్మద్ షోయిబ్ అమెరికా వెళ్ళి ప్రపంచ బ్యాంకు, అమెరికన్ ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపనున్నారు

ఆయన పాకిస్తాన్ సహాయ కన్సోర్టియమ్‌తో సమావేశములు జరుపుతారు. ఈకన్సోర్టియంను పాకిస్తాన్ మూడోప్రణాళిక కోసము రూ 24 కోట్లు పెట్టుబడి సహాయాన్ని కోరింది.

మద్యనిషేధానికి సరైన అవకాశం లభించలేదు

జస్టిస్ చేక్‌చందు విచారం

అహ్మదాబాద్ ఏప్రిల్ 12

మన దేశములో మద్యనిషేధాన్ని అమలు జరిపి చూడడములో సరైన అవకాశాలు ఇప్పటివరకు లేవని మద్యనిషేధ విచారణాసంఘము అధ్యక్షుడు జస్టిస్ చేక్‌చంద్ విచారము వ్యక్తపరిచారు.

మద్యనిషేధము వ్యతిరేకులు అనబడు విధకము సరిగా అమలు జరిగే జమానా పూర్వమే గొంతును లిమివేశారని ఆరోపించారు.

70 అధ్యాయాలుగల మద్యనిషేధ విచారణాసంఘము నివేదిక రెండో సంపుటి త్వరలో వెలువడగలదని కూడా శ్రీ చేక్‌చంద్ చెప్పారు. ఈ నివేదిక 1964లోనే అందజేయబడిందనీ మరి ఏకారణాలవల్లనో ప్రభుత్వం ఇప్పటిదాకా దాన్ని ప్రచురించలేదనీ ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ సమాచారం

చెరుకుపంటను కాపాడే విధానాలు

పసుపుపారి పాడయిపోకుండా వుండాలంటే మీచెరకు పైరుపయి సిట్రిక్ ఆసిడ్, ఫెర్రస్ సల్ఫేటులను కలిపి చల్లాలి. అని ఉదయపూర్‌లో జరిగిన పరిశోధనలు తెలిపాయి.

వేలంలోని ఇనుమును సరిగా వాడుకోవేని చెరకుపైరు ఇట్లా పసుపుపారి పడిగుండి ఉగ్గిపోతుంది. మొదట ఆకులు పసుపుపారి తరువాత వాటిమీద ఆకు పచ్చటి గీతలు కనపడతాయి చివరకాగీతలు తెల్లబడిగా. మొక్కలు పెరగడం మానేస్తాయి.

ఈ లక్షణాలు కనపడగానే ఎకరాకు 150 నుండి 200 గ్యాలన్‌ల చొప్పున (ఒక గ్యాలన్ 1 శాతం ఫెర్రస్ సల్ఫేటుకు 12.5 గ్రాముల సిట్రిక్ ఆసిడ్ కలిపిన) మందుచల్లాలి. ఇట్లా చల్లడానికి ఎకరాకు 8 రూపాయలు పడుతుంది.

సిట్రిక్ ఆసిడ్‌ను మందుల దుకాణములో కొనాలి. ఫెర్రస్ సల్ఫేటు సూమూలుగా బజారులో దొరుకుతుంది.

చెరకు పైరుకు మొదటినుండి చివరదాక నత్రజని అవసరం వుంటుంది. అయితే పొటాష్, ఫాస్ఫేటులను అడికొన్ని సమయాలలో మాత్రమే వాడుకొనగలదు.

చెరకుపైరుకు మొదటి ఆరునెలలు మాత్రమే ఫాస్ఫేట్ అవసరం వుంటుంది ఆ తరువాత అది ఫాస్ఫేట్‌ను తీసుకోదు.

మొదటి అంకురం బయలుదేరగానే పొటాష్ అధికంగా అవసరం వుంటుంది. మూడవ నెల నుండి పొటాష్ అవసరం హెచ్చుతూవస్తుంది. ఆరవనెలలో దానిఅవసరం అత్యధికంగా వుంటుంది.

కనుక చెరకుపైరుయొక్క ఈఅవసరాలను తెలుసుకుని రైతు ఆయా వయసుకు తగిట్టి ఎరువులు వేయాలి.

జొన్న, మక్కజొన్న

జొన్న పైరుకు ఎక్కువ నష్టము కలిగించే కోడి ఈగను "ఫారేట్" అన్న క్రొత్త మందుతో పూర్తిగా నిర్మూలించవచ్చును.

అజ్మీరులోను తదితర ప్రాంతాలలోను ఈ మందును విత్తనాల నాటే సమయంలో చాళ్ళల్లో చల్లారు. ఇందువలన మా మూలుకన్న రెండింతలు ధాన్య మూ, మూడింతలు గడ్డి లభించాయి.

ఈ మందును విత్తనాలతోకలిపివాడితే కీటకాలు అందుచల్లినా అంకురించడం తగ్గుతుంది.

ఈ క్రింది మందులలో వొకదానిని వెయ్యిపాళ్ళ విత్తనాలకు ఒక పాలు మందుచొప్పున కలిపితే మొక్కలొన్న విత్తనాలు పుగుల బాధ లేకుండా వుంటాయి. అని భారతీయవ్యవసాయ పరిశోధనా సంస్థవారి ప్రయోగాలు తెలుపుతున్నాయి.

ఈ మందులు - 10 శాతం డిడిటి. 0.5 శాతం గామా బిహెచ్ సి, పైరోనిన్.

కాని - బరిడపురుగుల బెడద ఎక్కువగా వున్న అవాన్పుపై ప్రాంతాలలో రైతులు వెయ్యిపాళ్ళ విత్తనాలకు నాలుగుపాళ్ళు 10 శాతం డి. టి. గాని, 0.5 శాతం గామా బిహెచ్ సి. రెండు పాళ్ళుగాని కలుపాలి.

ఇట్లా మందులు కలపడంవలన విత్తనాలు అంకురించే శక్తిని పరిశీలించారు

బంగాళా దుంపలకు ఎరువులు

బంగాళా దుంపలకు నత్రజని, భాస్వరములను పరిమాణాలలో ఎంత మోతాదులో అందిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి అన్న ప్రశ్నకు సిమ్‌లాలోని బంగాళాదుంపల పరిశోధనా కేంద్రం వారి సమాధానం ఇస్తున్నారు.

హెక్టేరుకు 87 కిలోల నత్రజని, 112 కిలోల భాస్వరము అందిస్తే హెక్టేరుకు 400 కిలోల చొప్పున దుంపలు లభిస్తాయి.

బంగాళాదుంపకు నత్రజానిని వేరుశెనగపిండి లేదా కాల్షియం నైట్రేట్ రూపేణా ఇవ్వడం ఉత్తమం. భాస్వరాన్ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌గా అందివ్వడం ఉత్తమం: దానితర్వాత ఎముకలపొడిగాని, రాక్ ఫాస్ఫేట్‌గాని మంచిది.

క్రొత్త రకం ఫ్రెంచ్‌బీన్స్

"కంటెండర్" అన్న పేరుగల క్రొత్త రకం ఫ్రెంచ్‌బీన్స్ కొండప్రాంతాలలో బాగా పెరుగుతుంది.

ఇది చాలత్వరగా-విత్తిన 50-55 దినాలలో కాపునకు వస్తుంది హెక్టేరు నుండి సగటున 150 నుండి 195 కిలోల దిగుబడి లభిస్తాయి.

ఏప్రిల్ మూడవవారంనుండిగాని, మేనెలలోనుండి జూలైదాకా గాని విత్తవచ్చును. హెక్టేరుకు 54.62 కిలోల విత్తనాలు అవసరం.

ఈక్రొత్తరకం బీన్స్ వేయదలచిన వారు ఈ ప్రదేశపు చిరునామానుండి కొద్దిగా విత్తనాలను కొనుక్కోవచ్చును.

'హెడ్ ఆఫ్ ది డివిజన్ ఆఫ్ హార్టికల్చర్ ఇండియన్ అగ్రికల్చరల్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ న్యూఢిల్లీ' లేదా దిల్లీ టబుల్ ప్రొడక్షన్ స్టేషన్ పిటి కలైన్ (కులువేలి, పంజాబ్).

కలుపు మొక్కల నాశనం

గోధుమ, బార్లీ, ఓట్స్ పొలాలలో బెంగరేగే వెడల్పాటి ఆకులున్న (పరవాక్షికములయిన) కలుపుమొక్కలను "2, 4-డి" మందు చల్లి చంపవచ్చును.

కొత్తఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థవారి పరిశోధనల వలన- పై ధాన్యాలను విత్తిన ఆరువారాల తర్వాత మొదటిసారి నీరుపెట్టగానే మందు చల్లాలి. మందు చల్లాక పదిరోజులదాక నీరుపెట్టరాదు.

365 లీటర్ల నీటిలో 0.45 గ్రాముల మందు కలిపితే ఒక హెక్టారుపయి (అంటే ఎకరాకు 80 గ్యాలన్‌ల నీటిలో ఒక పౌనుమందు- అన్నమాట) చల్లడానికి సరిపోతుంది.

ఈమందును పొడిగాగాని, ద్రవరూపంగాని చల్లవచ్చును. ఇది ద్రవరూపంలో చల్లడం మేలు.

ఈ మందును కలుపు మొక్క ఆకులపయి పడేటట్లు చల్లాలి

ఎక్కువ మ్యూరీ ఆకులు

పటువుపురుగులకు అవారముగావాడే మ్యూరీ ఆకులను అధికంగా పొందాలంటే మ్యూరీ పెట్టుకు యెక్కువ ఎరువులు వేయాలి అని బెంగుళూరు (బెంగాల్)లోని పట్టు పరిశ్రమ పరిశోధనా కేంద్రం వారు తెలుపుతున్నారు.

హెక్టారుకు 112 కిలోల నత్రజని, 56 కిలోల భాస్వరం, 112 కిలోల పొటాషు వేయాలి. ఇట్లావేస్తే ఆకులు యెక్కువ అవుతమేకాక వాటిలోని మాంసకృత్తులు పంచదార ఎక్కువయి అని మరింత రుచికరంగా పుటాయి,

ఎక్కువ వెల్తురుతో గుడ్లూ యెక్కువ

కోడిపెట్టలు రోజూ 18 గంటల సేపు వెలుతురులో తిరగాలని నిపుణుల అభిప్రాయం ఇదువలన అవి ఎక్కువ గుడ్లను పెడతాయి.

కాని శీతాకాలం వర్షాకాలంలాంటి సమయాలలో 18 గంటల వెలుతురు ఉండడం కష్టం. అట్లాంటప్పుడు కోళ్ల గూళ్ళలోనికి కృత్రిమపు వెలుతురు నేర్పాటుచేయాలి 25 లేదా 45 వాట్ల ఎలక్ట్రిక్ బల్బులు రెండిటి గూటిలో నేలమట్టానికి అయిదారడుగుల ఎత్తున అగిలించాలి. ఈ బల్బులను సూర్యోదయానికి రెండుమూడుగంటల సేపు వెలగనివ్వాలి

విద్యుచ్ఛక్తి లేని చోట్ల రెండు కేరోసిన్ లాంతర్లు కోళ్ళ గూటిలోపల తగిలించవచ్చును. అయితే ఈలాంతర్ల పొగ బయటికి వెళ్ళిపోయే ఏర్పాట్లు చేయాలి అగ్నిప్రమాదం జరగకుండా జాగ్రత్తపడాలి

సౌకర్యాలు లేని థియేటర్ల బాయికాట్

సినీపోషకుల సంఘం ప్రెసిడెంట్ విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 18

నగరములోని సినిమాలలో పోషకులకు ఫ్యాన్‌లు మొదలయిన సౌకర్యాలు కలిగించని పక్షంలో ఆంధ్రప్రదేశ్ సినీపోషకుల సంఘం సినిమాల ఎదుట పికెటింగ్ ప్రారంభించగలదని సంఘము అధ్యక్షులు శ్రీ వీరిబ్లాగ్ హెచ్చరించారు.

ప్రజలు కానేపు బాధలను మరవడానికి వినోదార్థం సినిమాహాళ్లోకి వెళతారు, కాని భరించరానంతగా ఉక్కపుట్టించడంవల్ల ఫ్యాన్‌లు వేయమని చెప్పినా సినిమా నిర్వాహకులు విద్యుచ్ఛక్తి కొరతపేరుతో నిరాకరిస్తున్నారని వీరు చెప్పారు.

ప్రజలవల్ల డబ్బుచేసుకొనే సినిమాయజమానులు ప్రజల సౌకర్యాలను చూడకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు.

ఫ్యాన్‌లు తప్పనిసరిగా వేయవలసిన అవసరముందని. విద్యుచ్ఛక్తి పొదుపుచేసి ఆ సౌకర్యాన్ని కలిగించవచ్చునని ఆయనచెప్పారు మార్నింగ్ షో, మ్యాటిషోలకు నిలిపివేసి మిగతా రెండు షోలకుగాను విద్యుచ్ఛక్తిని పొదుపు చేయవచ్చునని వారు సూచించారు.

ఫ్యాన్‌లు మొదలయినసౌకర్యాలు సమకూర్చని థియేటర్లను ప్రజలు బాయ్‌కాట్ చేయవలసిందని శ్రీ వీరబల్లాగ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

కేరళలో 5 లక్షల ఎకరాలలో అధిక రాలుబడి కార్యక్రమం

ఎర్నాకులం, ఏప్రిల్ 18

పశ్చిమ కేరళపు లుతువల్లో ఎక్కువ రాలుబడి ఉండే కైనాన్-8 రకము విత్తనాలనువాడి 5 లక్షల ఎకరాలలో అదనపు ధాన్యోత్పత్తి పథకాన్ని అమలు జరుపడానికి అవసరమైన ఫెర్టిలైజర్లు, క్రిమిసంహార కౌషధాలు కేరళకు సప్లయి చేయబడగలవు.

కేరళ గవర్నర్ సలహాదారు శ్రీ ఎస్. ఇ. ఎస్. రాఘవాచారి ఈ విషయము వెల్లడించారు. కేంద్రములో ముఖ్యమంత్రులు అహార మంత్రుల సమావేశానికి హాజరై శ్రీ రాఘవాచారి నిన్ననే ఢిల్లీ నుండి తిరిగివచ్చారు.

ఆంధ్రప్రదేశ్ తర్వాత అధిక రాలుబడి కార్యక్రమం నిస్సహకార స్థాయిలో తలపెట్టిన రెండో రాష్ట్రము కేరళ మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో అధిక రాలుబడి విత్తనాలను 7 లక్షల ఎకరాలలో వేయదలస్తున్నారు.

+

సింగపూరుకు మలేషియా లేక ఇండోనీషియాతో స్నేహం?

ఎన్నుకోడం అవసరమని టుంకు ప్రకటన

కౌలాలంపూర్, ఏప్రిల్ 18

సింగపూర్‌కు ఇండోనీషియా లేక మలేషియాలలో ఏదేశముతో స్నేహం కావాలో ఎన్నుకోడము అవసరమని నిన్న ఇక్కడ మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ ప్రకటించారు.

ఇండోనీషియా ఇటీవల సింగపూరును గుర్తిస్తానని చేసిన ప్రకటన దృష్ట్యా సింగపూరు మంత్రివర్గము ఆ ప్రకటనపట్ల సుముఖముగా ఉన్నట్టు తెలిసిందని, ఆ గుర్తింపు వెనక మలేషియాపట్ల వ్యతిరేకతను తీవ్రముచేసే ఉద్దేశముందని తెలిసికూడా సింగపూరు సుముఖతను వెల్లడించిందని టుంకు అబ్దుల్ రహమాన్ విమర్శించారు.

